క్లుప్తంగా

నేడు వీడియో కాన్ఫరెన్స్

రామగిరి (నల్లగొండ): తిప్పర్తిలో రైతు వేదికలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు రైతులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి సన్నిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్‌కుమార్, శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో విత్తనాల ఎంపికపై అవగాహన, సేంద్రియ వ్యవసాయంపై రైతుల అనుభవాలు వివరిస్తారన్నారు. అనంతరం శాస్త్రవేత్తలతో ముఖాముఖి, రైతులకు సూచనలు ఉంటాయని తెలిపారు. రైతులు ఈ కార్యక్రమానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదానం



భోజనం ప్యాకెట్లు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

నల్లగొండ టౌన్ : నల్లగొండలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కంబాల శివలీల, బిక్షాల మహేష్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దండంపల్లి సత్తయ్య, కృష్ణమాచారి, బడుగుల శ్రీనివాస్‌యాదవ్, ఆర్‌ఎంపీ ప్రభాకర్, శివాజీ పాల్గొన్నారు.

సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలి

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామంలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘానికి జూన్ నెలలో నిర్వహించాల్సిన ఎన్నికలను ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించాలని ఆ గ్రామ సీపీఎం కార్యదర్శి పంది నరేష్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో మాదిరిగా కాకుండా నోటిఫికేషన్ విడుదల చేసి ఎన్నికలు నిర్వహించాలన్నారు.

క్లీన్ హోం.. గ్రీన్ హోం



మొక్క నాటుతున్న కాలనీవాసులు

నల్లగొండ: క్లీన్ హోం.. గ్రీన్ హోం కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్లగొండలోని జూబ్లీహిల్స్ కాలనీలో ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు ఆధ్వర్యంలో కాలనీవాసులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మణిరాజు మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో 10 వేల మొక్కలు నాటడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గోలి విజయ్‌కుమార్, వేముల శేఖర్, గాదె లింగస్వామి, సువర్చల, యామిని, యువరాజు, హర్షిత, సృజన పాల్గొన్నారు.

13న కొబ్బరికాయల విక్రయానికి వేలం

చిట్యాల: వెలిమినేడు గ్రామ పరిధిలో గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఏడాది కాలం పాటు కొబ్బరికాయలు, ప్రసాదాల, పూజా సామగ్రి విక్రయాలకుగాను ఈ నెల 13వ తేదీన ఆలయ ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ నాగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు రెండు లక్షల రూపాయల డీడీ లేదా నగదు చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

బీజేపీ సంబరాలు

చండూరు: ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బీజేపీ నాయకులు సోమవారం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసింహ, కోమటి వీరేశం, భూతరాజు శ్రీహరి, సోమ శంకర్, దోటి కిరణ్‌యాదవ్, పులకరం నాగరాజు, తోకల రవీందర్, వేణు పాల్గొన్నారు.

యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందజేత

కనగల్: మండల పరిధిలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాల, మోడల్ స్కూల్, కేజీబీవీ ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్, నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్‌లను మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు సత్తయ్య, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సైదులు, ఎస్టీయూ అధ్యక్షుడు రమేష్‌లు పాల్గొన్నారు.



హెచ్‌ఎంలకు పుస్తకాలు, యూనిఫామ్ అందజేస్తున్న ఎంఈఓ రాములు

పంపిణీకి యూనిఫామ్ సిద్ధం

- ఒక్కో విద్యార్థికి రెండు జతలు ఇవ్వనున్న ప్రభుత్వం
- పాఠశాలల ప్రారంభం సమయానికి మొదటగా ఒక జత అందజేత
- కేతేపల్లిలో మొత్తం 5028 డ్రెస్సులు కుడుతున్న మహిళా సంఘాలు



కేతేపల్లిలో ఎంఈఓకు యూనిఫామ్ అందజేస్తున్న సెర్ప్ అధికారులు



యూనిఫామ్ పరిశీలిస్తున్న అధికారులు

కేతేపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభించే రోజే యూనిఫామ్ అందించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. ప్రభుత్వం ఏటా ఒక్కో విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ అందజేస్తుంది. ఈ ఏడాది యూనిఫామ్ కుట్టే పనిని ప్రభుత్వం స్వశక్తి సంఘాల మహిళలకు అప్పగించింది.

ఒక జత అందజేసిన మహిళా సంఘాల సభ్యులు

కేతేపల్లి మండలంలో 31 ప్రభుత్వ పాఠశాలలు, ఒక్కోటి చొప్పున కేజీబీవీ, ఆదర్శ పాఠశాల, బీసీ బాలుర గురుకుల పాఠశాలలు ఉన్నాయి. వీటిలో మొత్తం 2514 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ చొప్పున మొత్తం కేతేపల్లి మండలంలో 5028 యూనిఫామ్ అందజేయనున్నారు. ఒకటో తరగతి నుంచి 3వ తరగతి వరకు బాలికలకు ఫ్రాక్‌తో కూడిన యూనిఫామ్.. 4, 5 తరగతి చదువుతున్న బాలికలకు స్కర్టు, 6 నుంచి 12వ తరగతి వరకు బాలికలకు పంజాబీ డ్రెస్‌తో పాటు కోటును డిజైన్ చేశారు. ఒకటో తరగతి నుంచి 7వ తరగతి వరకు బాలురకు షర్టు, నిక్కరు, 8వ తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులకు షర్ట్, ప్యాంటు అందజేస్తారు. గత నెల 20వ తేదీ నుంచి యూనిఫామ్ కుట్టే పనిని స్వశక్తి మహిళలకు అప్పగించారు. అయితే యూనిఫామ్ వస్త్రాన్ని సరఫరా చేయడంతో ప్రభుత్వం జాప్యం చేయడంతో ముందుగా ఒక్కో విద్యార్థికి ఒక జత మాత్రమే ఇచ్చేందుకు వీలుగా మొత్తం 2514 యూనిఫామ్‌ను మహిళలు యుద్ధప్రాతిపదికన సిద్ధం చేశారు. మొదటి విడత పంపిణీకి అవసరమైన మొత్తం యూనిఫామ్‌ను సంబంధిత సెర్ప్ అధికారుల ద్వారా ఎంఈఓ నాగయ్యకు అప్పగించారు.

పెరిగిన ధరతో మహిళల సంతోషం

ఒక జత యూనిఫామ్ కుట్టినందుకు మహిళలకు ప్రభుత్వం రూ.50 చెల్లించాలని నిర్ణయించింది. డ్రెస్ కుట్టేందుకు అవసరమైన దారాలు, గుండీలు, జిప్పులు, ఇతర సామగ్రిని మహిళా సంఘాల సభ్యులే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. మార్కెట్‌లో వీటిని కొనుగోలు చేసేందుకు ఒక్కో డ్రెస్‌కు రూ.20 ఖర్చు అవుతుంది. దీంతో ఒక జతకు రూ.30 మాత్రమే కూలీ పడుతోంది. కూలీ గిట్టుబాటు కావడం లేదని మహిళలు విజ్ఞప్తి చేయడంతో సెర్ప్ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఒక్కో జతకు రూ.75 చెల్లించేందుకు ఇటీవల అంగీకరించడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలలకు యూనిఫామ్ పంపిస్తున్నాం



మహిళలు యూనిఫామ్ కుడుతున్న కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రతి పాఠశాలలకు యూనిఫామ్ స్టాక్ పంపిస్తున్నాం. పాఠశాలలను ప్రారంభించిన రోజే ఒక్కో విద్యార్థికి ఒక్కో యూనిఫామ్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– నాగయ్య, ఎంఈఓ, కేతేపల్లి

పదవీ విరమణ సన్మాన సభ

నల్లగొండ: పంచాయతీరాజ్ విభాగంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన పి.సైదులును సోమవారం జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీ ఉద్యోగులు సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కొప్పు రాంబాబు, జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, బి.శ్రీనివాసరావు, ఏపాల సత్యనారాయణరెడ్డి, వి.సోమేష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలి



వినతి పత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్

నల్లగొండ రూరల్: నల్లగొండ నుంచి సూరారం, నకిరేకల్ ఆరెగూడెం వరకు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీదేవికి సూరారం గ్రామ మాజీ సర్పంచ్ నర్సింహగౌడ్ వినతి పత్రం అందజేశారు. బస్ సౌకర్యం లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, సమయానుకూలంగా బస్సులు లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బాబురావు, సత్యనారాయణగౌడ్, రమేష్, లింగయ్య పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని..

రామగిరి(నల్లగొండ): గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం తిప్పర్తి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీఓ జానయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో 15, 16 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, వెంకన్న, పరమేష్, నాగయ్య, సౌందర్యలు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

మునుగోడు : మునుగోడు పట్టణానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని సోమవారం మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ.అన్వర్ హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మునుగోడు సమస్యలను వివరించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్‌రెడ్డి మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండీ అన్వర్ పాల్గొన్నారు

వేతనాలు అందించాలని కలెక్టర్‌కు..

మర్రిగూడ: మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో పనిచేస్తున్న సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న 8 నెలల వేతనాలు అందించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌డేలో వినతిపత్రం అందజేశారు. అక్టోబర్ 2023 నుంచి మే 2024 వరకు వేతనాలు ఇవ్వకపోవడంతో తమకు కుటుంబ పోషణ భారంగా మారిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మల్లికార్జున్ ఉన్నారు.

నూతన నమూనా చిహ్నం పత్రం అందజేత



నమూనా చిహ్నం పత్రాన్ని అందిస్తున్న నాయకులు

మర్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం రూపొందించనున్న నూతన చిహ్నంపై పలు సూచనలు చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్‌కు ధర్మసమాజ్ పార్టీ నాయకులు నమూనా చిహ్నాన్ని అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ వినోద్, జిల్లా ఉపాధ్యక్షుడు గిరి, రాజ్, జగన్, వెంకటేష్, సంజీవ, లింగయాన్, సుధాకర్, మారయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



కట్టంగూర్ : అంబేద్కర్‌నగర్‌లో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



నకిరేకల్: చందుపట్లలో బడి బాట ర్యాలీ

కట్టంగూర్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎఫ్‌ఎల్‌ఎన్ మండల నోడల్ అధికారి అంబటి అంజయ్య అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో కట్టంగూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఉచితంగా అందజేసే పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫాం, మధ్యాహ్న భోజనం పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, సునిత, పద్మజ, మేరి సుజాత, నీరజ, ఇందిరాదేవి, స్వరూపారాణి, ఎస్.రవికుమార్, మేడి శ్రీను, సీఆర్‌పీ పాలగోని రవికుమార్, మేడి శంకర్ ఉన్నారు.

చందుపట్లలో బడి బాట ర్యాలీ

నకిరేకల్ : బడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని చందుపట్ల గ్రామంలో బాలికల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బడి ఈడు పిల్లలను బడికి పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీవెంకన్న, హెచ్‌ఎం కడారి అనితరెడ్డి, పాఠశాల చైర్మన్ వరలక్ష్మీ, ఉపాధ్యాయురాలు కవిత, స్థానికులు కొత్తపల్లి సైదులు, ఎల్లయ్య, పంది నాగయ్య, మాచర్ల బాబురావు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



గట్టుప్పల్ మండలం శేరిగూడెంలో..

పొలం బాట కాదు.. బడి బాట పట్టాలి

చండూరు(గట్టుప్పల్) : బడి బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం తేరట్‌పల్లి, శేరిగూడెం గ్రామాల్లో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. పొలం బాట కాదు.. బడి బాట పట్టాలంటూ ఎడ్లబండిపై వెళ్తున్న చిన్నారులకు సూచించారు. కార్యక్రమంలో తేరట్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇవ్వాలి



ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామీణ వైద్యులు

శాలిగౌరారం: గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చి మేలు చేయాలని గ్రామీణ వైద్యుల సంఘం సీనియర్ ప్రతినిధి వీపూరి పరాంకుశం ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో సోమవారం గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామీణ వైద్యులు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నారంటూ గ్రామీణ వైద్యుల కేంద్రాలపై వైద్యశాఖ అధికారులు చేస్తున్న దాడులను నిలిపివేయాలన్నారు. ఐఎంఏ వైద్యుల వద్ద కనీసం ఆరు సంవత్సరాలు పనిచేసి శిక్షణ పొందిన తర్వాతే గ్రామీణ వైద్యులు గ్రామాల్లో ప్రజలకు కనీస వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బండారు ధనుంజయ్య, గౌరవ అధ్యక్షుడు దునుక వెంకన్న, ప్రతినిధులు అశోకాచారి, జబ్బారు, అంజయ్య, వీరాచారి, మాదు వెంకన్న, మహేశ్, అశోక్, నర్సింహాచారి, వెంకటనర్సయ్య, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 2012–13 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులు సుమిత్ర, కవిత, సత్యవతి, రాంరెడ్డి, చల్మరాజు, కృష్ణారెడ్డి, తిరుమలయ్య, ఇంద్రసేనారెడ్డి, సత్యనారాయణ, వెంకట్‌రావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పోగుల నవీన్, గద్దపాటి నవీన్, రెమిడాల కల్యాణ్, తీగల సంధ్య, పొన్న దిలీప్, వినోద్, సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీ ఎన్నిక

మాడుగులపల్లి : మండలంలోని చిరుమర్తి గ్రామంలో బీజేపీ గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా అకిటి గిరి, ఉపాధ్యక్షుడిగా మోదుగు సతీష్‌రెడ్డి, కార్యదర్శులు నవీన్, గోపి, యువజన విభాగం అధ్యక్షుడిగా మాదరబోయిన మహేష్‌తోపాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

కుంగ్‌ఫూలో ప్రతిభ

చౌటుప్పల్ : భువనగిరి పట్టణ కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన టైగర్స్ కుంగ్‌ఫూ కరాటే వేసవి శిక్షణా తరగతుల్లో మండలానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం బెల్టులను ప్రదానం చేశారు. విద్యార్థులను కోచ్‌లు శ్రీనివాస్, శివ, అనిల్ అభినందించారు.

ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా శోభారాణి

నకిరేకల్ : నకిరేకల్‌లోని 100 పడకల ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా దూదిపాల శోభారాణిని యమితులయ్యారు. శోభారాణి ఇదే ఆస్పత్రిలో డాక్టర్‌గా పని చేస్తోంది. ఈసందర్భంగా ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికి సత్కరించారు.



శోభారాణిని సత్కరిస్తున్న డాక్టర్లు, సిబ్బంది

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజమణి

మర్రిగూడ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రత్యేక అధికారులు పనిచేయాలని ఎంపీపీ గండికోట రాజమణిహరికృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, ఉపాధి హామీ, ఐకేపీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఏమైనా అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యల పట్ల నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చినముసయ్య, ఎంపీఓ బి.రవికుమార్, ఏపీఎం ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్‌ఏలు, సీసీలు పాల్గొన్నారు.

ప్రజలకు సురక్షిత నీరు అందించాలి



మాట్లాడుతున్న చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి



సమావేశానికి హాజరైన ఉద్యోగులు

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తాగునీటి విభాగం అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వచ్చినందున ప్రతి ఉద్యోగి, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పైప్‌లైన్ లీకేజీ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి ట్యాంకులను పరిశుభ్రం చేయాలని, తగిన మోతాదులో క్లోరిన్ వేసి శుభ్రపరచాలన్నారు. నీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. నల్లా గుంతల వద్ద మురుగు చేరకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, డీఈ అశోక్‌కుమార్, ఏఈ దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకుంటారు



ప్రతిభ పురస్కారం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

చిట్యాల : విద్యార్థులు కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాలలో భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పదో తరగతి, ఇంటర్, ఇంజనీరింగ్, మెడికల్ ర్యాంకర్లకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ తెలుగు విభాగం అధిపతి పిల్లలమర్రి రాములు, రిటైర్డ్ జడ్జీ కుకుడాల లక్ష్మణ్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి నిధులు కేటాయించాలన్నారు. పిల్లలమర్రి రాములు, కుకుడాల లక్ష్మణ్ మాట్లాడుతూ ఎక్కువ గంటలు శ్రమించి చదివితే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేశారు. కుకుడాల గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జెల్లా మనోహర్, గంజి వెంకటేశం, మిర్యాల ప్రకాష్, జెల్లా సత్తయ్య, పున్న పాండు, చిలుకూరు ప్రసాద్, శేపూరి శ్రీనివాస్, వలకీర్తి రమేష్, తడక మురళి, కుర్రె రవి, గంజి యాదగిరి, కేమ రామకిషన్, మిర్యాల గణేష్, కస్తూరి కృష్ణమోహన్, రాపోలు లక్ష్మయ్య పాల్గొన్నారు.

జూలై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతు

చండూరు : వరంగల్‌లో జూలై 7న జరగబోయే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. చండూరులో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎంఎస్పీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లగంటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దుర్గాప్రసాద్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కురుపాటి శంకర్, ఆకారం యేసు, జోగు యాదయ్య, మైలారం రాజు, పోలే సురేష్, నారపాక శేఖర్, దామర స్వామి, నరేష్, పొట్టిపాక శ్రీను, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినుల ప్రతిభ

నల్లగొండ: ఇటీవల ప్రకటించిన జాతీయ స్థాయి ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్ ప్రవేశ పరీక్షలో జీవీగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలికలు సత్తాచాటారు. వి.యశ్వంతి 2421వ ర్యాంకు, జి.కీర్తన 7030వ ర్యాంకులతోపాటు మరో ఆరుగురు అర్హత సాధించినట్లు ఆర్‌సీఓ హెచ్.అరుణకుమారి, ప్రిన్సిపాల్ డా. పి.లలితకుమారి తెలిపారు. జాతీయ స్థాయి నీట్ పరీక్షలో పి.నవ్య మెడికల్ సీటు పొందిందన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన బాలికలను గురుకుల కళాశాలలో సన్మానించారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్ : మండల పరిధిలోని బచ్చన్నగూడెం గ్రామానికి చెందిన గురిజ నర్సింహ అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ఎడ్ల గణేశ్ సోమవారం పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండెబోయిన నర్సింహయాదవ్, చందు, జాని, రాంబాబు, వెంకన్న, నర్సింహ పాల్గొన్నారు.

సర్వే సమగ్రంగా ఉండాలి

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీ టీచర్లు సర్వే సమగ్ర ఉండాలని మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ మమత అన్నారు. సోమవారం పట్టణంలోని హౌజింగ్‌బోర్డులో గల శ్రీ సత్యసాయి మందిరంలో జరిగిన మిర్యాలగూడ అర్బన్ ఐసీడీఎస్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సర్వేలో ఉన్న పిల్లలందరికీ నాణ్యమైన ఎత్తు, బరువులను తీసి ఎన్‌హెచ్‌టీఎస్ యాప్ గుర్తించాలని, గుర్తించిన ఈ బరువులు ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్–5 డెటాతో సమానంగా, సమగ్రంగా ఉండాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు కొత్తగా ఇచ్చిన వెయింగ్ మిషన్లను ఉపయోగించి అందరూ సరైన పద్ధతిలో కచ్చితమైన బరువులను గుర్తించాలని వివరించారు. పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి, వారిలో తీవ్రలోప పోషణ, అతి తీవ్ర పోషణ కలిగిన పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ఫ్లస్ అందించాలని సూచించారు. నల్లగొండ ఐటీడీసీ రమాదేవి మాట్లాడుతూ ఎన్‌హెచ్‌టీఎస్ సర్వే 100శాతం పూర్తి చేయాలని, టీచర్లకు ఎమైన టెక్నికల్ ప్రాబ్లమ్స్‌పైనా సందేహాలు నివృత్తిని చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రేవతి, మాధవి, పద్మ, లీలాకుమారీ, రాధిక, సుశీల, నజిమాబేగం, బ్లాక్ కో ఆర్డినేటర్ కవితలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం బీఆర్‌ఎస్ కార్మిక విభాగం నాయకులు సుమారు 30 మంది ఐఎన్‌టీయూసీలో చేరారు. వారికి కండువాలు కప్పి స్వాగతం పలికి మాట్లాడారు. పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, పన్నాల రాఘవరెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఉగ్గిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలి

మిర్యాలగూడ : రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మాలని, నాసిరకం విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ పోరెడ్డి నాగమణి ఫర్టిలైజర్ షాపు యజమానులను హెచ్చరించారు. సోమవారం దామరచర్లలోని పలు ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆమె తనిఖీ చేసి మాట్లాడారు. రైతులు విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతులు లైసెన్స్ కలిగిన విత్తనాల దుకాణాదారుల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి రశీదు తీసుకొని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. లాట్ నంబర్లు, విత్తన ప్యాకెట్ లేబుళ్లను చూసుకోవాలని, బీటీ 3 పత్తి విత్తనాలకు ప్రభుత్వ అనుమతి లేదని, ఆ విత్తనాలను విక్రయించినా, సాగు చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట ఏఓ కల్యాణ్‌చక్రవర్తి, ఏఈఓ రమేష్ తదితరులు ఉన్నారు.

మండలవ్యాప్తంగా వర్షం



శివన్నగూడ బస్టాండ్ వద్ద నిలిచిన వర్షపు నీరు

మర్రిగూడ : మండల వ్యాప్తంగా సోమవారం వర్షం కురిసింది. దాదాపు గంటకు పైగా వర్షం కురవడంతో ఆయా గ్రామాల్లోని వీధుల్లో వర్షపు నీరు నిలిచింది. లెంకలపల్లి, శివన్నగూడ, సరంపేటతోపాటు పలు గ్రామాల్లో రహదారికి సమీపంలో ఉన్న ఇళ్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.